# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.10.07.2025.

## యువతి పై అత్యాచారం చేసిన కేసులో నిందితునికి ఏడు సంవత్సరాల జైలు శిక్షా మరియు జరిమానా విధించిన న్యాయస్థానం

ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధి లోని అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ లో నమోదైన Cr.no.**326/2018** U/S 376 (1), 450 IPC కేసులో నిందితుడైన విజయవాడ వాంబే కాలనికి చెందిన అత్తిలి కనకరాజు (31సం.) పై నేరం ఋజువైనందున ది.**10.07.2025**వ తేదీన మహిళా సెషన్స్ కోర్ట్ జడ్జి శ్రీమతి జి.రాజేశ్వరీ గారు నిందితుడికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు రూ.2,000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

విజయవాడ అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్న ఫిర్యాది తన కుటుంబంతో కలిసి నివసిస్తున్నట్లు, ది.**23.06.2018** తేదిన కుటుంబ సభ్యులు పనిమీద బయటకు వెళ్లినట్లు, ఇంట్లో ఫిర్యాది ఒక్కర్తే ఉన్న సమయంలో ఫిర్యాది మేనత్త కుమారుడైన అత్తిలి కనకరాజు (24 సం.). ఇంటిలోనికి ప్రవేశించి బలవంతంగా ఫిర్యాదిని అత్యాచారం చేసినట్లు ఇచ్చిన ఫిర్యాదుపై అజిత్ సింగ్ నగర్ పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు.

దర్యాప్తులో భాగంగా అప్పటి అజిత్ సింగ్ నగర్ సి.ఐ. ఎం.వి.వి.జగన్ మోహనరావు గారు నిందితుడు విజయవాడ వాంబే కాలనికి చెందిన అత్తిలి కనకరాజు (24సం.) ను ది.**29.06.2018** తేదిన సాయంత్రం. అదుపులోనికి తీసుకుని అరెస్ట్ చేసి న్యాయస్థానం నందు హాజరుపరచడం జరిగింది.

విచారణ అనంతరం, నిందితుడిపై నేరం ఋజువైనందున ది.**10.07.2025**వ తేదీన మహిళా సెషన్స్ కోర్ట్ జడ్జి శ్రీమతి జి.రాజేశ్వరి గారు, నిందితుడికి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు 2,000/- జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున ఆడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ జి.రాధా గారు, సి.యమ్.ఎస్. ఇన్స్పెక్టర్ శ్రీ జగదీశ్వర రావు గారు, మరియు సి.యమ్.ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 14 మంది సాక్షులను విచారించడం జరిగింది.

★★★